# ఓ తల్లి ప్రేమ!

★



* రనన : కె. విజయలక్ష్మి *

రాత్రి పది గంటలకి సీత ఉన్నట్టుండి పులిక్కిపడి లేచింది.

ప్రక్కనేవున్న భాస్కర్ 'ఏమిటి సీతా ఏమైంది?' అని ఆదుర్దాగా అడిగాడు.

"ఏమీ లేదండి! ఏదో పీడకల వస్తే..."

"సీతా! నిజంగా నీ మనసులో ఏముందో చెప్పు వారం రోజులనుంచి చూస్తున్నాను. నీ మనసులో నువ్వే బాధపడుతున్నావు. చూడు ఒళ్ళు ఎలా కాలిపోతుంది. మనిషివి చూడు ఎంత నీరసించి పోయావో. నీ బాధ ఏమిటో నాతో చెప్పు సీతా" అని భాస్కర్ అనునయంగా అడిగేసరికి సీత దుఃఖము మరీ ఎకువై వెక్కివెక్కి ఏడవడం మొదలెట్టింది.

సీతా ముందు ఏడుపు ఆపి విషయం చెప్పు.

ఏవండి మీరు ఏమి అనుకోనంటె నాది ఒక్క మాట,

అనుకొనేది ఏముంది చెప్పు సీతా! నీ మాట నే నెప్పుడైనా కాదన్నానా!

అది కాదండీ!

సంకోచించకుండా అంతా చెప్పు.

ఏవండీ మరి బాబుని చూడాలని ఉందండి వాడిని విడిచి నేనుండలేనండి! వాడిని తీసుకురండి అని వెక్కివెక్కి ఏడుస్తుంది.

ముందు నువ్వు ఏడుపు ఆపు అన్నాడు భాస్కర్.

సీత ఏడుపుని అదుపుచేసుకొంది.

సీతా మొన్ననే 15 రోజుల క్రితమేగా బాబుని చూచి వచ్చాము. మళ్ళీ మనము కనిపిస్తే బాబు బెంగపెట్టుకుంటాడు, అన్నాడు భాస్కర్.

అది కాదండి వాణ్ణి హాస్టల్‌నుంచి తీసుకొచ్చేయండి, వాడు మనదగ్గరే మనతోనే వుంటాడండి.


భాస్కర్‌కి మతిపోయినంత పని అయింది. నెల క్రితమే సీత పోటువల్ల అందరు పిల్లలు పట్నంలో మంచి స్కూల్సులో ఇంగ్లీషు చదువులు చదువుచున్నారు. మనకు ఒక్కగా నొక్క బిడ్డ వాణ్ణి పట్నంలో హాస్టల్‌లో చేర్చమని పోరుచేసింది. సరే అని 5 వేలు డొనేషనుకట్టి మిగతా పుస్తకాలకని, హాస్టల్‌కని ఒక 1000 రూ. దాకా ఖర్చుపెట్టాం. పట్నంలోచేర్చి నెలకూడా కాలేదు. అప్పుడే బాబుని చూడందే వుండలేనంటుంది ఎలా!

సరేలే ఇంకొద్ది రోజులుపోతే అలవాటుపడి బాబు మీద మనసు మరల్చుకొంటుందిలే అని అప్పటికి ఏదో సర్దిచెప్పాడు భాస్కర్.

వారం రోజులు గడిచిపోయింది. సీత ఆరోగ్యంలో మార్పురాలేదు. సరికదా! ఇంకొంచెం చిక్కి శల్యమై పోయింది. బాబు, బాబు అని కలవరిస్తుంది. ఎంతసేపు వాడి కబుర్లే, క్షణంసేపు మర్చిపోదు.

ఏవండీ! అమ్మా, అమ్మా అని నా చుట్టూ తిరిగే వాడు. ఇల్లంతా ఒకటే అల్లరి. మూడు ఏండ్ల నా బాబుని వాళ్ళు ఎలా చూస్తున్నారో! అల్లరిచేస్తే కొడుతున్నారో ఏమో! ఏవండి వాడు ఏడుస్తున్నాడండి. నా బాబు ఏడుస్తున్నాడండి, నన్ను పిలుస్తున్నాడండి ఇవే మాటలు.

"కథాంజలి" దీపావళి సంచికను మా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు !




భాస్కర్ ఇక లాభంలేదనుకొని ఒక నిశ్చయానికి వచ్చాడు.

సీతా లే, లేచి డాక్టర్ దగ్గరికి వెళ్దాము పద.

ఏవండి డాక్టరు దగ్గరికి వద్దండి! బాబు దగ్గరికి వెళదామండి.

ఓ, అలాగే రేపు ఉదయాన్న ట్రైనుకి వెళ్ళి బాబుని తీసుకొని వచ్చేస్తా. ముందు నువ్వు వెళ్ళి ముఖం కడుక్కో మనం డాక్టరు దగ్గరికి వెళదాం అన్నాడు భాస్కర్.

సీత ముఖం సంతోషంతో వెలిగిపోయింది. గబ గబా వెళ్ళి ముఖం కడుక్కొని నీట్‌గా వచ్చింది.

ఇద్దరూ స్కూటర్‌మీద డాక్టరు దగ్గరికి వెళ్ళారు. నమస్కారం డాక్టర్ అన్నయ్య.

అ ఏమ్మా జ్వరం బాగా తగ్గిపోయినట్లుందే. ఏరా భాస్కర్ అమ్మాయి ముఖంలో ఈ రోజు సంతోష ఛాయలు కనిపిస్తున్నాయిరా. మొత్తానికి నేను చెప్పింది చేశావు కదా అన్నాడు డాక్టరు శర్మ.

శర్మ, భాస్కర్ చిన్ననాటి మిత్రులు. ముందు రోజు భాస్కర్ శర్మగారితో సీత విషయం చెప్పి ఆయన చెప్పిన సలహాను పాటించాడు.

చేశాను శర్మా, రేపు ఉదయాన ట్రైనుకి వెళ్ళి బాబుని తీసుకొని వచ్చేస్తాను.

ఏవండి నేను వస్తా!

నువ్వు వద్దమ్మా నీవు చాలా నీరసంగా ఉన్నావు. భాస్కర్ తీసుకొస్తానన్నాడుగా ఇక బాబు ఎక్కడికి వెళ్ళడు నీ దగ్గరే వుంటాడు,

థ్యాంక్యూ, అన్నయ్యా చల్లని మాట చెప్పావు.

ఒరే తల్లిప్రేమ ఒక్కోసారి ఒక్కో విధంగా వుంటుంది. ఎందరో తల్లులు తమ పిల్లలు ఇంగ్లీషు చదువులు చదవాలని దూరదేశాలకు సైతం పంపుతున్న ఈ రోజుల్లో సీతలాంటి తల్లులుకూడా వుంటారని ఈ రోజే తెలిసిందిరా. సీత బాబునివదలి వుండలేకుందిరా అది ఆమె బలహీనత. ఆ తల్లికి బిడ్డమీద ఉండే పిచ్చిప్రేమ. ఇంకొద్ది రోజులు బాబుని కాని తీసికొని రాకపోతే సీతకి మతి...


వద్దురా వద్దు. అది తలచుకొంటేనే నాకు భయం వేస్తుందిరా!

ఆ సరే దాన్ని ఇక మరిచిపోదాం. రేపు ఉదయానే బయలుదేరు.

ఏమండి ఇంటికి వెళదాం పదండి. రేపు ప్రయాణానికి బట్టలు అవి సర్దాలి, అని సీత బయల్దేర దీసింది.

వెళ్లొస్తాం శర్మా, వెళ్ళొస్తాం అన్నయ్యా అని చెప్పి వాళ్ళు వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళుతున్న దిక్కున చూస్తూ శర్మ ఇలా అనుకొన్నాడు. "ఆమె మనసులో బిడ్డమీద వున్న ప్రేమని ఎవరు మరల్చలేరు.




"కథాంజలి" దీపావళి సంచికకు మా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు !

NOVEL DIAMONDS
NOVEL DIAMOND WORKS

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు

విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.

అన్ని విధములైన కలర్ కమలములూ

మా వద్ద దొరుకును,

మా వజ్రములకు గ్యారంటీ యివ్వబడును.

—: వి వ ర ము ల కు :—

Phone No 27468

**NOVEL DIAMOND WORKS**

7-A 2, North Sowrastra Street, : : TIRUCHIRAPALLI - 620 008.